వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 27 ఏప్రిల్ 2023

కడప డీఎస్పీగా ఎస్ఎండీ షరీఫ్

కడప క్రైం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

కడప డీఎస్పీగా ఎస్ఎండీ షరీఫ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత మంగళవారం అర్ధరాత్రి డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి డీఎస్పీలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా మహ్మద్ షరీఫ్‌ను కడప డీఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు. ఈయన తిరుపతి డీటీసీలో పని చేస్తూ బదిలీ అయ్యారు. 1995 ఎస్సై బ్యాచ్‌కు చెందిన షరీఫ్ కడప నగరంలోని టుటౌన్‌లో మొట్టమొదటి సారిగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సుండుపల్లె, జిల్లాలోని పలు ప్రాంతాల్లో పని చేస్తూ సీఐగా పదోన్నతి పొంది అనంతపురం, కడప జిల్లా ప్రొద్దుటూరులో పని చేశారు. ఇక్కడ పని చేస్తున్న వెంకట శివారెడ్డిని అనంతపురం రూరల్ డీఎస్పీగా బదిలీ చేశారు.

వార్త IVవ పేజీలో

కర్నూలు జిల్లా మంత్రాలయంలో జరుగుతున్న పాదయాత్రలో లోకేష్‌ను కలిసిన రాంప్రసాద్ రెడ్డి

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు

కార్యాలయంలో దాడులు నిర్వహిస్తున్న ఏసీబి అధికారులు.

-అనధికారికంగా పనిచేస్తున్న ముగ్గురి పనితీరుపై ఆరా - స్టాంప్ రైటర్లను విచారించిన ఏసీబి అధికారులు
-రిజిష్ట్రేషన్‌కు వచ్చిన వారిని కూడా విచారణ - అధిక మొత్తంలో మామూళ్లు వసూలు చేస్తున్నట్లు సమాచారం
రిజిస్ట్రార్ ఆఫీసుపై ఫిర్యాదుల వెల్లువ - రూ.5 లక్షలు నగదు స్వాధీనం

బద్వేలు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు ఒక్కసారిగా దాడు లు చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి వ్యవహారంపై ఫిర్యాదులు ఎక్కువ కావడంతో గత కొద్ది రోజులుగా ఏసీబి అధికారులు బద్వేలు కార్యాలయంపై నిఘా ఉంచారు. ఏక కాలంలో అనేక చోట్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించిన నేపథ్యంలో బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై కూడా ఒక్కసారిగా దాడులు చేపట్టారు. కార్యాలయంలో అనధి కారికంగా ముగ్గురు వ్యక్తులు పని చేస్తున్నట్లు గుర్తించారు. ఈ ముగ్గురు వ్యక్తులను ఎవరు నియమించారు? వీరికి జీత భత్యాలు ఎవరు ఇస్తున్నారు? వీరు నిర్వహి స్తున్న విధులు ఏమిటి? ఎవరి నుండి ఎంత వసూలు చేశారనే దానిపై ఆరా తీశారు. అనధికారికంగా ఈ ముగ్గురు వ్యక్తులు పని చేస్తున్నట్లు సమాచారం మేరకే వారిని అదులపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అలాగే ముగ్గురు స్టాంప్ రైటర్లను కూడా అదుపులోకి తీసుకొని విచారించారు. స్టాంప్ రైటర్లు ఎంత వసూళ్లు చేస్తు న్నారు? ఆఫీసులో ఎంత చెల్లిస్తున్నారనే దానిపై క్షుప్తంగా వివరాలు సేకరించారు. ఇవన్నీ గత కొద్ది నెలలుగా ఫిర్యాదుల రూపంలో ఏసీబి అధికారులకు రావడంతో ఈ దాడులు చేసినట్లు తెలిపారు. అనధికారికంగా విధులు నిర్వహించిన వారి వద్ద, స్టాంప్ రైటర్ల వద్ద, కార్యాలయంలో దొరికిన మొత్తం నగదు 5 లక్షల రూపాయలను సీజ్ చేశారు. ఈ డబ్బు ఎక్కడి నుండి వచ్చింది? ఎవరు ఇచ్చారు? కార్యాలయంలోకి వచ్చిన వ్యక్తుల వద్ద ఎందుకు ఉన్నది? సబ్ రిజిస్ట్రార్ చేస్తున్న వ్యవహారం ఏమిటి? అనే వాటిపై క్షుప్తంగా రాత్రి వరకూ విచారించారు. బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబి దాడులు చేయడం కొత్తేమి కాదు. గతంలో కూడా ఎన్నో మార్లు ఏసీబీ దాడులు జరిగాయి. ముఖ్యంగా బద్వేలు మున్సిపాలి టీలో రిజిష్టర్ భూములు తక్కువ శాతం ఉండడం వలన మార్కెట్ విలువ కూడా అధిక మొత్తంలో ఉన్నందున క్రయ విక్రయాలు వేగంగా జరుగుతుంటాయి. వీటికి తోడు ప్రభుత్వ భూములు కూడా రిజిష్ట్రేషన్ చేశారనే ఆరోపణలు ఈ కార్యాల యంపై

కార్యాలయానికి తాళం వేసి బయటికి పోనివ్వకుండా అడ్డుకుట్ట ఏసీబి అధికారులు.

ఉన్నాయి. గతంలో దాడులు చేసినపుడు కూడా సిబ్బంది వద్ద, స్టాంప్ రైటర్ల వద్ద నగదు స్వాధీనం చేసుకొని విచారించారు. ఆ దాడుల్లో సబ్ రిజిస్ట్రార్ సెలవుపై వెళ్ళారు. కానీ పక్కా ప్రణాళిక ప్రకారం ఈ సారి అధికారులు, సిబ్బంది అందరూ విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఆకస్మిక దాడి చేశారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు మాట్లాడుతూ బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి జరుగుతున్నట్లు అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ ఫిర్యాదుల మేరకే దాడులు చేయగా ఇక్కడ జరుగుతున్న వ్యవహారాన్ని రికార్డు చేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందన్నారు. ఇక్కడ అనధికారికం గా పనిచేసే వ్యక్తులకు జీత భత్యాలు ఎవరు ఇస్తున్నారనే వాటిపై రికార్డు చేశామని, దీని ఆధారంగా ఇక్కడ జరుగుతున్న అవినీతిపై పూర్తి సమాచారం సేకరించామని వారు తెలిపారు. వీటన్నిటినీ ఉన్నతాధికారులకు తెలియజేసి తదు పరి విచారణ అనంతరం అధికారులు, సిబ్బందిపై చర్యలుంటాయని తెలిపారు.

విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు

పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదన్నదే జగనన్న లక్ష్యం

రాయచోటి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

అందరూ చదవాలి...అందరూ ఎదగాలి అన్న నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో పలు మార్పులు తీసుకొస్తుంది. నిరుపేద విద్యార్థులు కూడా పెద్ద చదువులు చదవాలన్న సమున్నత లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి సకాలంలో, బకాయిలు లేకుండా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నారు. దీనికి తోడు పేద విద్యార్థులకు చేయూత నివ్వడానికి పలు పథకాలు అమలు చేస్తోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏటా రెండు వాయిదాల్లో ఐటీఐ విద్యార్థులకు రూ.10 వేలు చొప్పున, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేల చొప్పున, డిగ్రీ, ఆపై కోర్సులు అభ్యసించే వారికి రూ.20 వేల చొప్పున వసతి, భోజన ఖర్చులను చెల్లించేందుకు జగనన్న వసతి దీవెన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రూపకల్పన చేశారు. అన్నమయ్య జిల్లాలో జగనన్న వసతి దీవెన పథకం కింద 34,836 మంది విద్యార్థులకు రూ.33.72 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు..

యూసీఐఎల్ ఉద్యోగులకు సీబీఐ నోటీసులు

- ఉదయ్‌కుమార్‌రెడ్డిపై ఆరా తీసేందుకే - రోజురోజుకు పెరుగుతున్న ఉత్కంఠ

పులివెందుల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :

మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ అధికారులు వేముల మండలంలోని ఎం.తుమ్మలపల్లె వద్ద ఉన్న యురేనియం కర్మాగారంలో పనిచేస్తున్న ముగ్గురు యూసీఐఎల్ అధికారులకు సీబీఐ అధికారులు నోటీసులు జారీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం సీబీఐ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. ఎంపీ వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డిని సీబీఐ అరెస్టు చేసి ఆరో నిందితుడిగా చేర్చి గత కొన్ని రోజులుగా విచారణ చేసిన విషయం తెలిసిందే. గజ్జల ఉదయ్‌కు మార్‌రెడ్డి యురేనియంలో ఉద్యోగిగా పనిచేస్తుండటంతో ఉదయ్‌కుమార్‌రెడ్డి విషయాలపై ఆరా తీసేందుకే యూసీఐఎల్ అధికారులను సీబీఐ విచారణకు రమ్మ ని చెప్పినట్లు తెలిసింది. వివేకా హత్య జరిగిన సమయంలో ఉదయ్‌కుమార్‌రెడ్డి విధులకు హాజరయ్యారా, అలాగే గూగుల్ టేకౌట్ ప్రకారం ఎక్కడెక్కడ ఉన్నాడు, తదితర విషయాలు, ఉదయ్‌కుమార్‌రెడ్డిని విచారించి ఆయన చెప్పిన అంశాలను అధికారులు రికార్డుల్లో నమోదు చేశారు. అయితే విచారణలో ఉదయ్‌కుమార్‌రెడ్డి చెప్పిన విషయాలు గూగుల్ టేకౌట్‌లో చూపించే అంశాలు పొంతన లేకపోవడంతో ఉదయ్‌కుమార్‌రెడ్డి గురించి ఇంటి పరిసర ప్రాంతాల్లోను, అతను పనిచేసే చోట, అతని వ్యవహార శైలిలో సీబీఐ అధికారులు గత మూడు రోజులుగా ఆరా తీస్తూ వస్తున్నారు. యూసీఐఎల్ కర్మాగారానికి వెళ్లి వివేకా హత్య జరిగిన రోజున విధుల్లో ఉన్నారా, లేదా అన్న విషయాలను తెలుసుకోవడంతో పాటు సహచర ఉద్యోగులను ఉదయ్‌కుమార్‌రెడ్డి వ్యవహారశైలిపై ఆరా తీయగా ఉదయ్‌కుమార్‌రెడ్డి మంచివాడని, తన పని తాను చేసుకునేవాడని అంటూ సమాధానాలు వచ్చినట్లు తెలిసింది. అయితే ఉదయ్‌కుమార్‌రెడ్డి చెప్పిన విషయాలు అతని గూగుల్ టేకౌట్‌లో పొంతన లేకపోవడం, దాంతో యూసీఐఎల్ అధికారులను ఉదయ్ కుమార్‌రెడ్డి విధులకు హాజరయ్యే సమయంలో రిపోర్టు చేసే అధికారులు చంద్రశే ఖర్‌రెడ్డి, రాజేష్, రాజులకు నోటీసులు జారీ చేశారు. వీరిని హైదరాబాదులోని సీబీఐ కార్యాలయంలో హాజరు కావాల్సిందిగా నోటీసుల్లో తెలిపినట్లు తెలుస్తోంది. ఈ మేరకు గురువారం సీబీఐ కార్యాలయంలో ముగ్గురు యూసీఐఎల్ అధికారులు హాజరయ్యే అవకాశం ఉంది.

ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

- రాష్ట్రంలో కృష్ణా జిల్లా మొదటి స్థానం
- విజయనగరం జిల్లా చివరి స్థానం..

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

ఏపీ ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం విద్యావాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఇంటర్ ఫలితాలు విడుదల చేశారు. ఇంటర్ తొలి ఏడాది 4.33లక్షల మంది పరీక్షలకు హాజరు కాగా ఇంటర్ మొదటి సంవత్సరంలో 61% మంది విద్యార్తులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ 2వ సంవత్సరంలో 3.79లక్షల మంది పరీక్షలు రాయగా 72% మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ సారి ఫలితాల్లో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలవగా విజయనగరం జిల్లా ఆఖరి స్థానంలో నిలిచింది. ఎప్పటిలాగే ఈ సారి సైతం ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం కలిపి మొత్తం రెగ్యులర్ విద్యార్తులు 9,20,552 మంది విద్యార్థులు హాజరుకాగా ఒకేషనల్ విద్యార్థులు 83,749 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇంటర్ మొదటి సంవత్సరం 4.84 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాగా ఇంటర్ 2వ సంవత్సరం విద్యార్థులు 5.19 లక్షల మంది పరీక్షలు రాశారు. మొదటి సంవత్సరంలో 40 శాతం ఉత్తీర్ణత సాధించగా రెండో సంవత్సరంలో 54 శాతం నమోదైంది. బాలికలు మొదటి సంవత్సరం 50%, 2వ ఏడాది విద్యార్థులు 65% ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు నమోదయ్యాయి.

ఉపాదిహామీ పథకం పనులు గాలికొదిలేశారు...!!

నల్లతిమ్మాయపల్లెలో గత యేడాది లేని ఉపాది పనులు
ఫీల్డ్ అసిస్టెంట్లు మార్చి పనులకు దూరంగా చేసిన అధికారులు
అధికార పార్టీ నాయకుల చేతివాటం - ఉపాది లేక అవస్థలు పడుతున్న గ్రామ ప్రజలు

నందలూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని నల్లతిమ్మాయపల్లె గ్రామ పంచాయతిలోని ఉపాదిహామీ పథకం అమలు చేయడంలో అధికారులు చేతివాటం చూపిస్తుండడం వల్ల ఉపాది కూలీలు పనిలేక ఏమిచేయాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారు. ఈ గ్రామంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్‌ను కంప్లైంట్ వచ్చిందని అతనిని తీసివేసి ఆ స్థానంలో వేరే వ్యక్తిని ఇంతవరకు నియమించకపోవడం ఏమిటని స్థానిక ఉన్న ఉపాది కూలీలు ప్రశ్నిస్తున్నారు. దీనికి మండల ఉపాది అధికారి శ్రీనివాసులు కూడా స్పందించకపోవడం చాలా దారుణమని వారు అంటున్నారు. మండలంలోని నాయకులు చెప్పినవారికి తప్పిన వారికి వేరేవారికి పనులు ఇవ్వకపోవడం గమనార్హం. నల్లతిమ్మయ్యగారిపల్లె నందు 300 మంది ఉపాది కూలీలు ఉన్నారని, వారికి గత జూన్ నుంచి ఉపాది పనులు లేవని అన్నారు. ఒక పంచాయతిలోనే కాదు, మండలంలో చాలాచోట్ల ఇలాగే ఉందని అన్నారు. ఉపాది పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికి మండలంలో ఎందుకు అమలు కావడంలేదు. మా సమస్య చాలాసార్లు మండల అధికారులకు తెలిసినప్పటికి ఆయన పెడచెవిన పెట్టారు. మా పరిస్థితి చాలా దీనస్థితిలో ఉంది. ఈ ఉపాది పనులు నమ్ముకొని



సమస్యలు వివరిస్తున్న ఉపాది కూలీలు

కొన్ని కుటుంబాలు జీవిస్తున్నాయి. మాపై రాజకీయాలు చేయడం వల్ల ఎవరికి లాభమో మాకు అర్థం కావడలేదు అని అన్నారు. దీనిపై మేము ఉపాది ప్రాజెక్టు ఆఫిసర్‌ను కలిసి ఈ సమస్యపై మాట్లాడటం జరుగుతుందని అన్నారు. ఇన్ని నెలలైనా మాకు ఫీల్డ్‌అసిస్టెంట్‌ను నియమించకపోవడం ఏమిటని స్థానికంగా ఉండే నాయకులు వల్ల మండల అధికారులు భయపడడం జరుగుతుందని అన్నారు. మా సమస్యపై మేమున్న 300 మంది సోమవారం నుండి మండల ఉపాది కార్యాలయం వద్ద నిరాహారదీక్ష చేస్తామని అన్నారు. దీనిపై మండల ఉపాది అధికారి శ్రీనివాసులును వివరణ కోరగా నల్లతిమ్మాయపల్లెలో ఉండేవారికి మేము పనులు కల్పించడం జరుగుతుందని వారి సమస్యపై మేము మాటిఎను పంపి వారి సమస్య పరిష్కారం చేస్తామని తెలిపారు.

ఇంటర్ ఫలితాలలో గెలుపు జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందించిన కళాశాల కరస్పాండెంట్ సౌజన్యలక్ష్మీ

వార్త IV వ పేజీలో

ఇంటర్ ఫలితాలలో విఆర్ ప్రభంజనం

వార్త IIవ పేజీలో

రాజంపేట డిఎస్‌పిగా విఎన్‌కె చైతన్య నియామకం

తాడిపత్రి నుంచి రాజంపేటకు బదిలీ

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

రాజంపేట సబ్‌డివిజనల్ పోలీసు అధికారిగా విఎన్‌కె చైతన్యను నియమిస్తూ రాష్ట్ర డిజిపి కసిరెడ్డి రాజేంద్ర నాథ్‌రెడ్డి ఉత్తర్వులు చేశారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న శివభాస్కర్‌రెడ్డిని డిజిపి కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం అనంతపురం జిల్లా తాడిపత్రిలో డిఎస్‌పిగా పనిచేస్తున్న విఎన్‌కె చైతన్యను నియమించారు. ఈ బదిలీలు ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. తాడిపత్రిలో రాజకీయాలు వేడెక్కిన వాతావరణంలో క్రియాశీలకంగా డిఎస్‌పిగా చైతన్య క్రియాశీలకంగా పనిచేశారు. వైకాపా, టిడిపి వర్గాల మధ్య సమస్యలు ఉత్పన్నం కాకుండా సంయమనంతో పనిచేసి మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఈ పరిస్థితుల్లో ఆయనను రాజంపేటకు బదిలీ చేయడం ప్రాధాన్యత సంతరించుకొంది.

జగనన్న హౌసింగ్ నిర్మాణాలు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ పిఎస్.గిరీష, ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

జగనన్న హౌసింగ్ లేవుట్లలో ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. బుధవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే నవాజ్‌బాషాతో కలసి జగనన్న హౌసింగ్ నిర్మాణాల పురోగతిపై సబంధిత అదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో నిర్మింస్తున్న జనగన్న లేవుట్లలో ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి రోజు రోజుకు పురోగతి కనిపించే విధంగా ప్రతి అధికారి చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. లేవుట్లల్లో ముఖ్యంగా మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. కరెంటు, నీటి వసతి కల్పించాలన్నారు. నియోజకవర్గంలోని పట్టణంతో పాటు రామసముద్రం, నిమ్మనపల్లె మండలాల్లో 73లేవుట్లు ఉన్నాయని వీటిలో 7,777 ఇండ్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 1073 ఇండ్లు పూర్తి అయ్యాయని ఇంకా 145ఇండ్లు నిర్మాణాలు ప్రారంభించాల్సి ఉందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

మిగతా ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పేదల సొంత ఇంటి కళ నెరవేర్చేందుకు విశేషంగా కృషిచేస్తున్నారన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎంఎస్.మురళి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సతీష్‌కుమార్, తహశీల్దార్ సికె.శ్రీనివాసులు, ట్రాన్స్‌కో ఈఈ రాజశేఖర్‌రెడ్డి, కమీషనర్ ప్రమీళ, హౌసింగ్ ఈఈ రామస్వామిరెడ్డి, ఏఈ దీనదయాల్‌రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత విద్యాతోనే కుటుంబ ఆర్థిక ప్రగతి

విద్యారంగానికి పెద్దపీట వేస్తున్న జగన్ ప్రభుత్వం
జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

ఉన్నత విద్యతోనే కుటుంబ ఆర్థిక ప్రగతితో పాటు సమాజం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని నమ్మిన రాష్ట్ర ప్రభుత్వం.. విద్యారంగానికి పెద్ద పీట వేసిందని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం జిల్లా నార్పల బహిరంగ సభ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2022-23 విద్యాసంవత్సరంకు సంబంధించి "జగనన్న వసతి దీవెన" మొదటి విడత లబ్ది మొత్తాన్ని కంప్యూటర్ బటన్ నొక్కి... నేరుగా అర్హులయిన విద్యార్థుల తల్లుల ఖాతాలో జమచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక విసిహాలు నుండి.. జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్‌తో పాటు రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జల వెంకట లక్ష్మీ, రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్ పర్సన్ జి. రమణమ్మ, ఎపి ఈఐడి డైరెక్టర్ బి. నాగ మల్లిక, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జయ ప్రకాష్, ఎస్సి, ఎస్టీ కార్పొరేషన్ల ఈడి డా. హెచ్. వెంకట సుబ్బయ్య, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి డా.వి. బ్రహ్మయ్య హాజరయ్యారు.ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం... 2022-23 విద్యాసంవత్సరం మొదటి విడతకు గాను జిల్లాలోని 76,714 మంది విద్యార్థులకు మంజూరయిన "జగనన్న వసతి దీవెన" లబ్ది మొత్తం రూ. 44,80,47,500 లను మెగా చెక్కు రూపంలో.. కార్యక్రమానికి హాజరైన అతిధులతో కలిసి.. జేసీ జి.గణేష్ కుమార్ విద్యార్థులు, వారి తల్లులకు అందించారు. అనంతరం.. కార్యక్రమానికి హాజరైన వారితో జేసీ జి.గణేష్ కుమార్ మాట్లాడుతూ.. ఉన్నత విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యార్థుల సంక్షేమం కోసం 'జగనన్న విద్యా దీవెన', 'జగనన్న వసతి దీవెన' పథకాలతో పాటు మారెన్నో రకాల పథకాలకు అమలు చేస్తూ విద్యార్థుల అభ్యున్నతికి పాటు పడుతున్నారన్నారు. ఈ పథకాల ద్వారా ప్రతి యేటా వేలాది మంది విద్యార్థులు ఉన్నత స్థాయి విద్యావంతులుగా ఎదిగి ప్రయోజకులుగా మారుతున్నారన్నారు. ఈ బృహత్తర పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జేసీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని పలు డిగ్రీ, ఇంజినీరింగ్, ఇతర ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులు, వారి తల్లులు హాజరయ్యారు.

జిల్లాలో పలువురు డీఎస్పీల బదిలీలు..

కడప క్రైం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

దిశ డీఎస్పీ వాసుదేవన్ పుట్టపర్తి డీఎస్పీగా బదిలీ, కడప డీఎస్పీ బీవీ శివారెడ్డి అనంతపురం రూరల్ డీఎస్పీగా బదిలీ అయ్యారు. కడప ఏసీబీ డీఎస్పీ జంజాక్టన్ హిందూపూర్‌కు, తిరుపతి డీటీసీ డీఎస్పీ ఎండీ షరీఫ్ కడప డీఎస్పీగా నియామకం అయ్యారు. ఆధోని డీఎస్పీ వినోద్‌కుమార్ పులివెందుల డీఎస్పీగా బదిలీ అయ్యారు. తాడిపత్రి డీఎస్పీ చైతన్య కుమార్ రాజంపేటకు వచ్చారు. సత్యసాయి జిల్లా ఎస్‌బీ డీఎస్పీ ఉమామహేశ్వరంరెడ్డి జమ్మలమడుగు డీఎస్పీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రెండు మూడు రోజుల్లో వారు బాధ్యతలు స్వీకరించనున్నారు.

30తేదీ వరకు రైతు భరోసా దరఖాస్తులు

మైదుకూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

రైతు భరోసా కొరకు ఏప్రిల్ 30వ తేది వరకు అవకాశం ఉంటుందని మైదుకూరు మండల వ్యవసాయ అధికారి పి.ప్రసన్న తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారు కొత్తగా పట్టాధారు పాసు బుక్కులు మంజూరైన మరియు ఎవరైనా చనిపోయి ఉంటే వారి యొక్క మరణ ధ్రువీకరణ పత్రముతో వారి యొక్క భర్త లేదా భార్యలకు మాత్రమే నామిని చేసి రైతు భరోసా వచ్చే విధంగా చూస్తామని అన్నారు. కావున మైదుకూరు మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా కోరారు. పిఎం-కిషన్ దరఖాస్తుదారులు తప్పనిసరిగా ఈ- కేవైసీ చేయించుకోవాలని కోరారు. ఏప్రిల్ 27వ తేదీ వరకు పసుపు కొనుగోళ్లకు సంబంధించి రిజిస్ట్రేషన్ లను ఆయా రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకోవలసినదిగా కోరారు..

జగనన్న పాలనలో ప్రతి అర్హునికి ప్రభుత్వ పథకాలు

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే

ఖాజీపేట, ఏప్రిల్ 26

ప్రభాతవార్త :

జగనన్న నాలుగు సంవత్సరాల పాలనలో రాష్ట్రంలోని ప్రతి గడపలో అర్హతల ప్రకారం సంక్షేమ పథకాలు లభించాయని, ప్రజా సంక్షేమం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మైదుకూరు శాసనసభ్యులు రఘురామి రెడ్డి అన్నారు. బుధవారం నాడు కడప జిల్లా ఖాజీపేట మండలంలోని నాగసాని పల్లె సచివాలయ పరిధిలోని ఆంజనేయ కొట్టాలు పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. గత తెలుగు దేశం ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలా అనే ఆలోచనతో పరిపాలన చేయగా నేడు మన జగనన్న ప్రభుత్వం అర్హులను వెతికి మరీ లబ్ది చేకూర్చుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ మెంబర్‌అచ్చుకట్ల కరీముల్లా, ఆంజనేయ కొట్టాల్ సర్పంచ్ గోపిరెడ్డి పెద్దిరెడ్డి, ఉదయ భాస్కర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ గుమ్మా నాగ సుబ్బారెడ్డి, బిజ్జం సుధాకర్ రెడ్డి,మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళి మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ భాస్కర్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

చాపాడు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి తప్పెట హరిబాబు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విజయవాడలోని స్మృతి వనంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పక్కన బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, మాదిగ కార్పొరేషన్కు నిధులు విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో తెలుగు రాష్ట్రాల చైర్మన పేరు పోగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం

ఆర్టీసి బస్టాండ్ వద్ద నిరుపేదలకు అన్నదానం చేస్తున్న దృశ్యం.

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 26

ప్రభాతవార్త :

అన్ని దానాలలో కంటే అన్నదానం గొప్ప దానం అని వాసవీ క్లబ్ ట్రెజరర్ పెసల సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ అనుమలశెట్టి సిద్దయ్య, గోనుగుంట్ల సతీష్‌లు అన్నారు. బుధవారం శ్రీ కృష్ణ టెక్స్‌టోరియం షాపు యజమాని తులసి వెంకట శివ నారాయణ తల్లి కీ॥శే॥ తులసి సత్యనారాయణమ్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మైదుకూరు రోడ్ ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రం వద్ద అన్నదాన కార్యక్రమం, అలాగే కాశినాయన మండలంలోని వివేకానంద సేవాశ్రమం, అమగంపల్లెలోని వృద్ధాశ్రమంతో పాటు పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్, మసీదుతో పాటు పలు ప్రాంతాలలో ఉన్నటువంటి అనాథ వృద్ధులకు, యాచకులకు సుమారు 500 మందికి పైగా రుచికరమైన భోజనం, స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని తులసి వెంకట శివ నారాయణ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ ట్రెజరర్ పెసల సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ సిద్దయ్య, గోనుగుంట్ల సతీష్, సాయి బృంధం జమాల్, సుభాన్‌తో పాటు పలువురు మాట్లాడుతూ తులసి సత్యనారాయణమ్మ ద్వితీయ వర్ధంతి పురస్కరించుకొని అనేక మంది నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమన్నారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తులసి వెంకట సుబ్బయ్య, ఉరిమి నాగేంద్రతో పాటు పలువురు పాల్గొన్నారు.

సామాజిక సేవకులు సోమ్లానాయక్ 2వ వర్ధంతి

పీలేరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్తః

కళాభివమాని కళాపోషకుడు, మేధావి, శ్రీదుర్గా గ్యాస్ ఏజెన్సీ అధినేత సోమ్లా నాయక్ రెండవ వర్ధంతి సందర్భంగా స్తానిక దుర్గా గ్యాస్ ఏజెన్సీ ఆవరణ లో జరిగింది. సోమ్లా నాయక్ విగ్రహానికి మరియు చిత్రపటానికి కుటుంబ సభ్యులు, బంధువులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుమారుడు అమరేంద్రనాయక్ ఈసందర్భంగా మాట్లాడుతూ తన తండ్రి గిరిజన కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదివి శ్రీదుర్గాగ్యాస్ ఏజెన్సీ ఏర్పాటు చేసి ఎన్నో వందల గిరిజన కుటుంబాలను ఆదుకున్నారని అన్నారు. ఆయన ఆశయాలను తాను కొనసాగిస్తానని అన్నారు. సోమ్లా నాయక్ జ్ఞాపకార్థం పేదవారికి మేము సైతం సమాజం కోసం సంస్థ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సోమ్లా నాయక్ సతీమణి పద్మావతి, కుమారుడు అమరేంద్ర నాయక్, కోడలు నాగమణిబాయ్, కుమార్తె కవిత, మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షాహీన్‌షా, కోశాధికారి షాజహాన్, మోదీన్ బాషా, హరి, రెడ్డిశేఖర్ పాల్గొన్నారు.

మాదిగల అభివృద్ధికి పాటుపడతా

– మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కడప జిల్లా ఇన్‌ఛార్జి ఆర్.ఎన్.రాజా

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

కడప జిల్లా ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య కడప జిల్లా ఇన్‌ఛార్జి ఆర్.ఎన్.రాజాను ఎన్నుకోవడం తెలిసిందే. బుధవారం బ్రహ్మయ్య మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మాదిగల అభివృద్ధికై పాటుపడాలని వర్గీకరణ సాధనగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జి ఆర్.ఎన్.రాజా మాట్లాడుతూ నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన వ్యవస్థాపక అధ్య క్షులు బ్రహ్మయ్యకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. జిల్లాలో ఉన్న మాదిగల సమస్యలపై అభివృద్ధికై ఎల్లవేళలా కృషి చేస్తానని వర్గీకరణ లక్ష్యంగా పోరాడతా నని పేర్కొన్నారు.

వేదింపులు అధికమైతే తిరుగుబాటు తప్పదు

ఫ్యాస్టో కడప జిల్లా చైర్మన్ మాదన విజయకుమార్

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

ఉపాధ్యాయులను వేధించ డమే పనిగా పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకా ష్ వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాస్టో) కడప జిల్లా చైర్మన్ మాదన విజయకుమార్ హెచ్చరించారు. ఉపాధ్యాయుల పట్ల అధికారుల పట్ల పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ ఫ్యాస్టో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రెండవ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా బద్వేల్‌లోని స్థానిక రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వద్ద నల్ల రిబ్బన్లు ధరించి నిరసన కార్యక్రమా న్ని చేపట్టారు.ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ గత కొంత కాలంగా రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలను సందర్శిస్తున్నారని, దీనిని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య పక్షాన ఆహ్వానిస్తున్నామని, ఇదే సందర్భంలో ముఖ్య కార్యదర్శి స్థాయి అధికారి పాఠశాలలను సందర్శిస్తే గ్రౌండ్ లెవెల్ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశించామని, అయితే అందుకు భిన్నంగా ముఖ్య కార్యదర్శి ఉపాధ్యాయులు మాత్రమే టార్గెట్ చేస్తూ సందర్శనలు సాగిస్తున్నారని ఆరోపించారు. ఎస్టీయు జిల్లా అధ్యక్షులు పి.రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జి.వెంకట సుబ్బారెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.ఓ బుల్ రెడ్డి, ఎస్టీయూ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సునీల్ కుమార్ లు మాట్లాడుతూలి గడచిన విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయుల చేత బోధన స్థానంలో నిరంతరం బోధనేతర కార్యక్రమాలు చేయించిన ప్రభుత్వం విద్యార్థు లకు నాణ్యమైన విద్య అందించలేదనే పేరుతో ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీ సులు ఇవ్వడం, సస్పెన్షన్లు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎస్.శశిధర్ కుమార్, ఎన్.వెంకట సుబ్బయ్య, పి.నర్సింహారెడ్డి,టి.శివ ప్రసాద్, జి.పెంచలయ్య, గౌస్ బాష, జి.శివశంకర్ రెడ్డి, రామచంద్రయ్య, జి గోవిందు, ఎ.గుర్రయ్య, మురళి, చంద్రశేఖర్ యాదవ్, చక్రపాణి, శ్రీనివాసులు, సుబ్బారావు, శేషాద్రి, ఏ.వి.రమ ణయ్య, యన్.లూక్, సుబ్బరాయుడు, దేవానందం, రమణ రావు, తిరుపతి రెడ్డి, అంకయ్య, జకరయ్య, లాజరయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సి.యల్లయ్య ప్రమాణ స్వీకారోత్సవం

పీలేరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్తః

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, రాష్ట్ర విభజన తరువాత కూడా పీలేరు చరిత్రలో సామాజిక వర్గానికి అత్యంత అత్యున్నత పదవి ఇచ్చిన దాఖలాలు చరిత్రలో లేదు. ఏపార్టీ అధికారంలోకి వచ్చిన సామాజిక వర్గానికి పెద్ద పీఠ వేసిన దాఖలాలు ఎక్కడ లేదు. మరి పీలేరు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వ్యవ సాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి బీసీ (వడ్డెర) సామాజిక వర్గానికి ఇవ్వడం కమిటీ సభ్యులలో అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పించడంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, పీలేరు శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి,ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డికు ఘనత దక్కింది. ఇందులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రాౌండ్డిని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానంతో పాటు ప్రత్యేక స్థానం కల్పించిన చరిత్ర కలదు. చంద్రగిరి యల్లయ్య వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక సామాన్య కార్యకర్త, అతను పెద్దిరెడ్డి కుటుంబానికి నమ్మిన బంటుగా ఎంపీకి ముఖ్య అనుచరుడిగా పీలేరు నియోకవర్గంలో కేవి.పల్లె మండలం మోటుపల్లె వాండ్లపల్లెకి చెందిన సిద్దయ్య, ఆదెమ్మ కుమారుడు చంద్రగిరి యల్లయ్య మారు మూల గ్రామీణ ప్రాంతంలో ఉంటూ వైసీపీని బలోపేతం చేస్తూ మండలంలోని గోడవాండ్లపల్లెకు చెందిన వైసీపీ మండల గౌరవాధ్యక్షులు వెంకటరామయ్యకు అత్యంత సన్నిహితంగా ఉంటూ తనదైన శైలిలో పార్టీ కార క్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వైఎస్సార్ పార్టీ బలోపేతానికి కషిచేసిన ఘనత సి.చంద్రయ్య కు దక్కింది. ఈ సందర్భంగా పీలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ చంద్రగిరి యల్లయ్య మాట్లాడుతూ తను సామాజిక వర్గానికి చెందిన వాడని తనకు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి, కేవి.పల్లె, జడ్పీటీసీ గజ్జల శ్రుతిశీనురెడ్డి సహకారం తో పీలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ఇవ్వడం జరిగిందని వారికి ఆజన్మాంతం రుణపడి ఉంటానని తెలిపారు. పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ని అన్ని విధాలుగా అభివద్ధి చేయడానికి పీలేరు, కేవి.పల్లె మండలాల వైసీపీ నాయకులు రైతులు ప్రజలు తమ వంతు సహకారం తనకు అందించడం సంతోష దాయకమన్నారు. నేడు ప్రమాణ స్వీకారోత్సవం తిరుపతిరోడ్డులోని ఎంఎన్ఆర్ గార్డెన్స్ నందు జరుగుతుందని తెలిపారు. మారె ్కట్ కమిటీ ఛైర్మన్ గా సి.యల్లయ్య, వైస్ ఛైర్మన్‌గా రమేష్‌రెడ్డి, సభ్యులుగా మునీర్‌బాషా, మునీంద్ర, (కాలనీ చిన్న) జయప్రకాష్‌రెడ్డి, రమణమ్మ, రుక్మిణి, నరేష్ రామకుమార్‌రెడ్డి, రమ్య, మల్లికార్జున, వసంతకుమారి, రమణమ్మ, కష్ణమ్మ, భారతి, మస్తాన్‌సాహెబ్, బాలసుబ్రమణ్యం ప్రమాణ స్వీకారం చేయనున్నారని తెలిపారు. వ్యవసాయాభివద్ధి కోసం మార్కెట్ అభివద్ధి కోసం, రైతుల ప్రయోజనాల కోసం తను, తమ సభ్యులు అహర్నిశలు కషిచేస్తామని చంద్రగిరి యల్లయ్య తెలిపారు.

అప్పుస్మా ప్రయివేటు విద్యాసంస్థలతో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి ఆత్మీయ సమావేశం

పీలేరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్తః

పీలేరులో అపుస్మా అసోసియేషన్ ఆధ్వర్యంలో పీలేరు, మదనపల్లె ప్రయివేటు విద్యాసంస్థల కరెస్పాండెంట్‌లతో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రశేఖర్‌రెడ్డి చేసిన సేవలను గురించి చర్చించుకున్నారు. ఎమ్మెల్సీగా ప్రస్తుతం ఉపాధ్యాయ లోకం గుర్తించుకునేలా చంద్రశేఖర్‌రెడ్డి పనిచేస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో చంద్రశేఖర్‌రెడ్డి మరెన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. పలువురు ఉపాధ్యాయులు, స్కూల్ కరెస్పాండెంట్లు చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో కలికిరి, కలకడ, పీలేరు, రొంపిచెర్ల, పులిచెర్ల, భాకరాపేట, కల్లూరు, కందూరు కరెస్పాండెంట్లు పాల్గొన్నారు.

దరఖాస్తులను సచివాలయంలో అందజేయాలి

దువ్వూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి చెందిన స్పందన దరఖాస్తులను తమ పరిధిలోని గ్రామ,వార్డు సచివాలయాల్లో ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 5 వరకు అందజేయాలని మండల తహసీల్దార్ రమాకుమారి అన్నారు. బుధవారం తహసీల్దారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు అందుబాటులో ఉండి స్పందన దరఖాస్తులు స్వీకరిస్తారని, రెవెన్యూ, హౌసింగ్, పోలీసు ఇతర శాఖలకు చెందిన అర్జీలు పని దినాలలో సచివాలయాలకు వెళ్లి ఇవ్వవచ్చన్నారు. అక్కడ సమస్య పరిష్కారం కాకపోతే మండల పరిధిలోని అధికారులకు, అక్కడ కాకపోతే డివిజన్ పరిధిలోని అధికారులకు, డివిజన్ పరిధిలో కాకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదులు అందజేయాలన్నారు. ప్రజలందరూ ఇక నుంచి ఈ విషయాన్ని గమనించి తమ సచివాలయాల్లో ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి దరఖాస్తులు ఇవ్వాలన్నారు.

పాఠశాలల సామాజిక తనిఖీపై శిక్షణ కార్యక్రమం

కలకడ, ఏప్రిల్ 26 ప్రభాతవార్తః

మండల కేంద్రంలో బుధవారం ఏపీ మోడల్ పాఠశాలలో ఎంఈఓ మునీంద్రనాయక్, ఆర్‌పీకే రామాంజనేయులు ఆధ్వర్యంలో పాఠశాలల సామా జిక తనిఖీపై ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల హెచ్ఎంలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ పాఠశాలల పేరెంట్సు కమిటీ ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరి భాగస్వామ్యంతో పాఠశాలల సామాజిక తనిఖీని నిర్వహించబడుతుందన్నారు. పాఠశాలల భౌతిక వనరులు పాఠశాలల పరిసర ప్రాంతాలు పరిశుభ్రత తరగతి గదులు, ఫర్నీచర్, తాగునీరు, విద్యుత్ సౌకర్యం పనులపై సామాజిక తనిఖీని నిర్వహించాలన్నారు. పాఠశాలల్లో ఉన్న బాలికల సంరక్షణ బాల్య వివాహాల నిషేదం మధ్యాహ్న భోజనంపై తనిఖీ, విద్యార్థులను పాఠశాలలో చేర్చుకోవడం విద్యార్థుల హక్కులను పరిరక్షించడం విద్యార్థుల ఆరోగ్యంపై పూర్తి చికిత్స ఇవ్వడం లాంటి విషయాలపై కూడా సామాజిక తనిఖీని పూర్తిచేసి 29వ తేదీ లోపు పూర్తిచేయాలని తెలిపారు కార్యక్రమంలో ఎమ్మార్సీలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

అమీర్‌బాబును ఎదుర్కోలేని డిప్యూటీ సీఎం

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

రెండు రోజుల నుంచి ట్యాంక్ బండ్ సెల్ఫీ ఛాలెంజ్, హజ్‌హౌస్ ఛాలెంజ్‌లను ఎదుర్కోలేక డిప్యూటీ సీఎం అయోమయంలో పడ్డారని నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్ బాబు అన్నారు. వైకాపా పాలనలో ఎక్కడ అభివృద్ధి జరిగిందో తెలపాలని సూచించారు. వైసీపీ పాలనలో మంత్రులు, నాయకులు అక్రమాలు, కబ్జాలు తప్ప ఏం చేస్తున్నారో తెలపాలన్నారు. ఇప్పటికైనా ఇలాంటి నీచమైన పాలన మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కొండా సుబ్బయ్య, సిటీ ఉపాధ్యక్షులు, మేకల వెంకటేష్ యాదవ్ కడప తెలుగు యువత నగర అధ్యక్షులు, బుర్రెడ్డయ్య యాదవ్ తెదేపా పార్లమెంటు ఆర్గనైజర్ సెక్రటరీ, గాజులపల్లె రాఘవ 28వ డివిజన్ ఇన్‌ఛార్జి, కొండ్రెడ్డి జనార్ధన్‌రెడ్డి 47వ డివిజన్ ఇన్‌ఛార్జి తదితరులు పాల్గొన్నారు.

కోఆర్డినేటర్ల నియామకం..

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కడప జిల్లా పార్లమెంటు అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి కడప జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మేకల బాబు, రాయల సీమ జోనల్ కోఆర్డినేటర్ ఎల్ఐసీ నరసింహులు ఆధ్వర్యంలో పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గ కోఆర్డినేటర్లను బుధవారం నియమించడం జరిగింది. ఈ సమావేశంలో కడప నియోజకవర్గ తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోయిలకుంట్ల శ్రీనివాసులు, అలియాస్ సభీకోట శ్రీనివాసులు, ప్రొద్దుటూరు నియోజకవర్గం తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్, కమలాపురం నియోజకవర్గం తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మేకల ఓబయ్య, జమ్మలమడుగు నియోజకవర్గం తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎ.కొండయ్య, బీసీ స్టేట్ కన్వీనర్ మైదుకూరు ఉమాకాంత్, తెదేపా కార్యకర్తలు బత్తల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీనివాస కళాశాల విద్యార్థుల విజయభేరి

కలికిరి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని శ్రీనివాస జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించి విజయభేరి మోగించినట్లు కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మార్చి 2023 జరిగిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో తమ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని ఎంపీసీ విభాగంలో ఎం.హేమంత్‌కుమార్‌రెడ్డి 1000 మార్కులకు గాను 987 సాధించి రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు సాధించారన్నారు. డి.ప్రదీప్ 974, లాలస్ 973 మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీ విభాగంలో ఎస్.ఎం.ఫిర్దోస్ 942, హర్షియ 935, ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. సీఈసీ విభాగంలో ఆర్.లక్ష్మీ మంజుల 956 ప్రథమ, జె.హరిత, ఎస్.తస్కిన్ 954 సాధించారన్నారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో ఎస్.తేజిబ్ సుహాన 440 మార్కులకు గాను 433 సాధించి రాష్ట్ర స్థాయి 3వ ర్యాంకు పొందారన్నారు. ఎస్.నీరజ 422 మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో సి.దీపిక సింధు 470 మార్కు లకు 458, ఎస్.ఆసిన్ 456 మార్కులు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారన్నారు. సీఈసీ విభాగంలో టి.మహాలక్ష్మీ 500 మార్కులకు గాను 438 మార్కులు సాధించి ప్రథమ,వి.నిరంజన్ 437తో ద్వితీయస్థానంలో నిలిచారన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

దువ్వూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రా నికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని బద్వేలు డివిజన్ జిల్లా ఉపవైద్య ఆరోగ్య శాఖాధికారి డా.చంద్రహాసరెడ్డి అన్నారు. బుధవారం దువ్వూరు పీహెచ్ సీని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకాన్ని వంద శాతం లక్షాఓయన్ని సాధించాలని అలాగే ప్రతిష్టాత్మక చేపట్టిన ఫ్యామిలీ పిజిషియన్ కాంటెస్ట్ నందు మంచి వైద్యసేవలు అందించాలన్నారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్య క్రమంలో డా.సురేష్‌బాబు, సీహెచ్‌వో విజయకుమారి, వైద్యసిబ్బంది శివ రామయ్య, మురళీధర్‌మూర్తి, మునిస్వామి, మేరీసువర్ణ పాల్గొన్నారు.

ఇంటికో ఉద్యోగం ముద్దు..మూడో ఉద్యోగం వద్దు

ఓబులవారిపల్లె, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీ సంస్థలో పని చేస్తున్న కొంత మందికి సంస్థలో స్వతహాగా 1, 2 ఉద్యోగాలు ఉండేవి. ఆ తరువాత అనివార్య కారణాల వల్ల ఉద్యోగం చేస్తూ మృతి చెందిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగం ఉన్న ఇళ్లు, భూములు కోల్పోయిన నిర్వాసితులకు 1+1 ఉద్యోగం 2008-10లో ప్రభుత్వం ఏపీఎండీసీ సంస్థ పంపిణీ చేసింది. అప్పట్లోనే సంస్థ 2వ ఉద్యోగానికి అంగీకరించకుండా ఇది చట్ట విరుద్ధమని తేల్చి చెప్పింది. అయినా ఈ ఫైళ్లు వెనక్కి పంపించినా కొంత మంది ఎండీ ముఖేష్‌కుమార్ మీనా మంచి మనసుతో మానవత్వంతో ఒకే కుటుంబంలో 1+1 ఉద్యోగం ఇచ్చారు. మొదట కార్పొరేషన్ వారు చెప్పిన ఫైల్‌ను రద్దు చేసింది. తిరిగి ఇళ్లు, భూములు కోల్పోయిన వారికి ఇటీవల 2019-20 సంవత్సరాల్లో 1+1+1 అంటే ఒకే ఇంట్లో ఇరువురికి ఉద్యోగాలున్నప్పటికీ తిరిగి ఆ కుటుంబంలో వారి కుమారుడు లేక వారి బంధువులకు మరో ఉద్యోగం ఇవ్వాలని ఒక యూనియన్ తరపున నాయకుడు సంస్థ అధికారులతో స ంప్రదింపులు జరిపి గ్రామంలో సంస్థకు ఇళ్లు, భూములు అర్పించి తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారికి అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఒక ఇంట్లో మూడు ఉద్యోగాలు ఇవ్వడం ఏంటని నిర్వాసితులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించాలని మంగంపేటలో ఉన్న నిర్వాసితులకు గనుల విస్తరణ కోసం సర్వం కోల్పోయిన వారికి సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించ

టిడిపి 8వ వార్డు మహిళా కౌన్సిలర్ రాజీనామా

మదనపల్లె, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీకి చెందిన 8వ వార్డు మహిళా కౌన్సిలర్ బోయపాటి గీతశ్రీ తన పదవికి రాజీనామా చేశారు. బుధవారం ఆమె రాజీనామా పత్రాన్ని మున్సిపల్ కమీషనర్ ప్రమీళకు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ 2021 మున్సిపల్ ఎన్నికల్లో తాను తెలుగుదేశం పార్టీ తరపున కౌన్సి లర్‌గా ఎన్నిక అయ్యానన్నారు. గతంలో తాను డిఎస్‌సి టీచర్ ఉద్యోగానికి సంబంధించి రాసిన పరీక్షా ఫలితాలకు సంబంధించి ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొన్న నిర్ణయంతో తనకు ప్రభుత్వ టీచర్ ఉద్యోగం లభించిందన్నారు. టీచర్ ఉద్యోగం రావడం పట్ల తాను కౌన్సిలర్ పదవికి రాజీనామా చేశానన్నారు. తనను గెలిపించిన వార్డు ప్రజలందరికి కృతజ్ఞతలు తెలుపుకొంటున్నానన్నారు.

ప్రజల్లోకి జనసేన పార్టీ

మదనపల్లె, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

ప్రజల్లోకి జనసేన పార్టీ విధి విధానాలపై విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు ఆపార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి తెలిపారు. బుధవారం పట్టణంలోని నిమ్మనపల్లె మూడురోడ్లు క్రాస్‌లో జనంతో టి జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో కలసి టి సేవించడం వల్ల ప్రజాసమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. జనంతో మమేకమై జనసేన పార్టీ గుర్తు గాజుగ్లాస్ ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రజల సమస్య లు తెలుసుకొని పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుం దన్నారు. వైసిపి అసమర్థ పాలన ప్రజలు గ్రహించాలన్నారు. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు అందరూ కోర్టులు, జైలు చుట్టూ తిరుగుతున్నారన్నారు. జనసేన పార్టీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జంగాల శివరామ్, సురేంద్ర, గజ్జెల రెడ్డప్ప, గ్రానైట్‌బాబు, జగదీష్, కళ్యాణ్, నాగరాజు, చిరంజీవి, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

బలిజ సేవాసమితికి రూ.2లక్షలు విరాళం

పారిశ్రామికవేత్త అమరనాథ్‌కు అభినందనలు

మదనపల్లె, ఏప్రిల్ 26 ప్రభాతవార:

పట్టణ సేవాసమితి నిర్వహించే సేవా కార్యక్రమాలు, అభివృద్ధికి గానూ నితీష్ రాయల్ డెవలపర్(హిందు ట్రేడింగ్ కంపెని) బెంగుళూరు, వినాయక పౌల్ట్రరీ ఫామ్ మదనపల్లె యజమాని అమరనాథ్ రూ.2లక్షలను విరాళాన్ని అందజేశారు. ఇటీవల పట్టణంలోని మల్లికార్జున సర్కిల్‌లో శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహాన్ని ప్రతిష్ట సందర్భంగా విరాళా నిధులను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నవాజ్‌బాషా, చింతల రామచంద్రారెడ్డి, జంగాలపల్లె శ్రీనివాసులు సమక్షంలో ఆయన విరాళం నిధులను అందజేశారు. పారిశ్రామిక వేత్త డిఏ శ్రీనివాస్ కుటుంబీకులతో అమరనాథ్‌కు ఉన్న సన్నిహిత సంబంధాలు వల్ల బలిజ సామాజిక వర్గాన్ని బలోపేతం చేసేందుకు ఆయన శాయశక్తులా కృషి చేస్తున్నారు. టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్, బలజ సేవా సమితి వ్యవస్తాపక అధ్యక్షులు బిపిఎల్ విజయకుమార్, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా వెంకటాచలపతిలు అమరనాథ్‌ను అభినందించారు. కార్యక్రమంలో సేవా సమితి నాయకులు రాయల్‌గణి, బోర్‌వెల్ సుధాకర్, లేత్‌కుమార్ పాల్గొన్నారు.

ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

మదనపల్లె, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముని వెంకటప్ప ఆయన కుమారుడు వెంకటరమణలు అధికారులను కోరారు. మదనపల్లె మండలం కొత్తవారిపల్లె గ్రామం రెవెన్యూ గ్రామం నందు 1182 సర్వే నెంబర్‌కు సంబంధించిన మండల తహశీల్దార్ స్పందనా కార్యక్రమంలో అర్జీ ఇవ్వడం జరిగింది. సిద్దయ్య కుమారులు వెంకటరమణ, శేఖర్‌లు ఇద్దరూ అసలైన హక్కు దారులు కారు అని అసలైన హక్కుదారులు మునివెంకటప్ప కుమారుడు వెంకట రమణ విలేకర్లకు తెలిపారు. బుడ్డన్న కుమారుడు ముని వెంకటప్ప ఒంటి మిట్ట వెంకటప్ప కుమారుడు వెంకటరమణ వీరిద్దరికి పై తెలిపిన సిద్దయ్య కుమారులు ఇద్దరినీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రిజిష్టర్ కానీ నకిలీ దస్తా వేజులు సృష్టించి అనేక విదాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మండల తహశీల్దార్, సదరు రెవెన్యూ గ్రామానికి చెందిన విఆర్‌ఓ వారు ఈ నకిలీ దస్తా వేజులపై వీరి వెనుక ఉన్న వారిని గుర్తించి క్రిమినల్ కేసులు, రెవెన్యూ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అసలైన భూహక్కుదారులు ముని వెంకటప్ప కుమారుడు వెంకటరమణకుపై తెలిపిన అధికారులు న్యాయం చేయాలని కోరారు.

ఆర్టీసిలో కారుణ్య నియామకాలకు దరఖాస్తులు

మదనపల్లె, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

ఉమ్మడి చిత్తూరుజిల్లా డివిజన్ నందు 2016-2019వరకు చనిపోయిన ఏపిఎస్ ఆర్టీసి ఉద్యోగ వారసులకు కలెక్టర్ ఆదేశాల మేరకు కారుణ్య నియామకాలు చేపట్టనున్నట్లు వన్‌డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి తెలిపారు. ఆర్‌ఎం చెంగల్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలకు సంబంధించి సర్టిఫికెట్ల పరిశీలన ఈనెల 29న ఉదయం 9గంటలకు జిల్లా ప్రజా రవాణా అధికారి తిరుపతి కార్యాలయంలో జరుగుతుందన్నారు. చనిపోయిన ఉద్యోగుల వారసులు తమ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.

జగనన్నే మా భవిష్యత్తు మానమ్మకం నువ్వే జగన్

రామసముద్రం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

మండలంలోని చెంబకూరు పంచాయితీలో వైఎస్ఆర్ నాయకులు చంద్ర, వైఎస్ఆర్ సిపి నాయకులు ప్రతి గడప గడపకు వెళ్ళి ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. నవరత్నాలు భాగంగా ప్రతి ఇంటిలో ఏ సమస్య ఉన్నా సచివాలయ వాలంటీర్‌స్‌చే సచివాలయ కన్వీనర్లకు చెప్పమని తెలిపార. ఈ కార్యక్రమంలో షంషీర్, చంద్రశేఖర్ జాద్, అంబరీస్, చంద్ర, రాజన్న, ఆంజి, నాయకులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యతోనే ఆర్థిక ప్రగతి సాధ్యం

- జిల్లా జేసీ జి.గణేష్‌కుమార్

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

ఉన్నత విద్యతోనే కుటుంబ ఆర్థిక ప్రగతితో పాటు సమాజం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని నమ్మిన రాష్ట్ర ప్రభుత్వం.. విద్యా రంగానికి పెద్దపీట వేసిందని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం జిల్లా నార్పల బహిరంగ సభ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి జగనన్న వసతి దీవెన మొదటి విడత లబ్ధి మొత్తాన్ని కంప్యూటర్ బటన్‌నొక్కి నేరుగా అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక వీసీ హాలు నుంచి జిల్లా జేసీ గణేష్‌తో పాటు రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జల వెంకటలక్ష్మి, రాష్ట్ర నగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ జి.రమణమ్మ, ఏపీ ఈఐడీ డైరెక్టర్ బి.నాగమల్లిక, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జయప్రకాష్, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ఈడీ డా.హెచ్.వెంకట సుబ్బయ్య, జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి డా.వి.బ్రహ్మయ్య హాజరయ్యారు. సీఎం వీసీ ముగిసిన అనంతరం 2022-23 విద్యా సంవత్సరం మొదటి విడతగాను జిల్లాలోని 76,714 మంది విద్యార్థులకు మంజూరైన జగనన్న వసతి దీవెన లబ్ధి మొత్తం రూ.44, 80, 87, 500 మెగా చెక్కు చూపంలో కార్యక్రమానికి హాజరైన అతిథులతో కలిసి జేసీ విద్యార్థులు, వారి తల్లులకు అందించారు. జేసీ మాట్లాడుతూ ఉన్నత విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మిన ముఖ్యమంత్రి విద్యార్థుల సంక్షేమం కోసం జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పథకాలతో పాటు మరెన్నో రకాల పథకాలను అమలు చేస్తూ విద్యార్థుల అభ్యున్నతికి పాటు పడుతున్నారన్నారు. ఈ పథకాల ద్వారా ప్రతి ఏటా వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు. కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కన్నెలూరులో ఇదేం కర్మ రాష్ట్రానికి

జమ్మలమడుగు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని కన్నెలూరులోని పెద్దమ్మగుడిలో ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు అనంతరం జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. బుధవారం ఆయన ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను, అవస్థలను వివరిస్తూ ప్రజల పైన పన్నుల రూపంలో ఈ వైసీపీ ప్రభుత్వం ప్రజల నడ్డి ఏవిధంగా విరుస్తోందో వివరించారు. కార్యక్రమంలో కన్నెలూరు తెదేపా నాయకులు నవనీష్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, నరేంద్రనాథ్‌రెడ్డి, జింకా కుళాయప్ప, జింకా నరేంద్ర, శివారెడ్డి, చింతల మునిస్వామి, బెల్లంకొండు బాషా, కొండయ్య, దాదిశెట్టి శ్రీను, ప్రశాంత్, యోహాను, జగ్గయ్య, రుషి, కిశోర్, సురేష్, చంటి, జింకల బాషా, రాజేష్, సుబ్బన్న, ఓబులేసు, పురుషోత్తం, పీటర్, ఓబులేసు, చిన్నిరెడ్డి, చిన్నోడు, దేవ రాజు, రాష్ట్ర కార్యదర్శి జాంబవురం రమణారెడ్డి, జమ్మలమడుగు తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

వైద్యాధికారి హైమావతి శ్రీనివాస్

మదనపల్లె, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వైద్యాధికారి హైమావతి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం పట్టణ సమీపంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో పట్టణ ఉమెన్ ఎన్‌పోర్‌మెంటుసెల్, ఎన్ఎస్‌సెల్, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉమెన్ హెల్త్ అండ్ ఐజిఎం అవగాహనకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ మహిళలకు నిత్యం పనిఒత్తిడి కారణంగా ఆహార విషయంలో అశ్రద్ధ వహించడం వల్ల వివిధ ఆరోగ్య సమస్యలతో భాదపడుతున్నారన్నారు. ముఖ్యంగా రక్తహీనత, రోగ నిరోధక శక్తి తగ్గడం వల్ల వివిధ అనారోగాలకు గురువుతున్నారన్నారు. మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలంటే కేవలం శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా దృడంగా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మరో వైద్యాధికారి లేఖ్య, కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్, హెచ్ఓడిలు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

పెండ్లిమర్రి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండల పరిషత్ సభాభవనంలో గురువారం ఉదయం 10 గంటలకు మండల సర్వసభ్య సమావేశం మండల ప్రజాపరిషత్ వారి అధ్యక్షతన జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి అల్తాఫ్ హుసేన్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ, కోఆప్షన్ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, సర్పంచులు హాజరుకావాలని ఆయన కోరారు. అధికారులందరూ ఈ సమావేశానికి తమ శాఖకు సంబంధించిన ప్రగతి నివేదిక లతో హాజరు కావాలని కోరారు. అన్ని శాఖలకు సంబంధించి సమీక్ష జరుగుతుందని అధ్యక్షుల అనుమతితో ఇతర విషయాలపై సమావేశం ఉంటుందని ఎంపీడీవో తెలిపారు.

నేడు శ్రీలక్ష్మి జనార్ధనస్వామి వార్షిక మహోత్సవం

రామసముద్రం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో వెలసియున్న శ్రీ లక్ష్మీ స్వామి ఆలయంలో గురువారం వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు పార్థసారధి బట్టర్ కులశేఖర్ బటర్ తెలిపారు. ఉదయం 8గంటలకు అభిషేకం, అర్చనలు కనక స్వామివారిని దర్శించి కృపకు పాత్రలు కాగలరని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్దుడు మృతి

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో ఓ వృద్దుడు మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం కురబలకోట మండలంలో చోటు చేసుకొంది. వివరాలిలా వున్నాయి. కేరళ రాష్ట్రానికి చెందిన వేళాయిదాం (77) కొంతకాలం క్రితం ఉపాధి నిమిత్తం కురబలకోట మండలం అంగళ్ళుకు వలస వచ్చా డు. అంగల్లులో స్థిరనివాసం ఏర్పరచుకొని టీ కొట్టు దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తు న్నారు. అంగళ్ళులో రోడ్డు దాటు తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొంది. ప్రమాదంలో వృద్దుడు తీవ్రంగా గాయపడి విషమ పరిస్థితికి చేరుకోగా గమనించిన స్థానికులు 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్తితి విషమించడంతో మృతి చెందాడు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్పురీకి తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుకుమార్ తెలిపారు.

శ్రీచక్ర విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే..

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు పట్టణంలో శ్రీచక్ర పాఠశాలలో యూకేజీ మరియు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సుభాషిణి మాట్లాడుతూ తమ పాఠశాలలో యూకేజీ తరగతుల పిల్లలకు నిర్వహించిన కార్యక్రమాలను వారు సాధించిన విజయాలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపి వారిని అభినందించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని వదిద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్కూలు వ్యవస్థాపకులు ప్రశాంతి హర్ష హాస్పిటల్స్ డా.కాల్వ విజయనాగేంద్ర, డా.సమితి, ప్రిన్సిపల్ సుభాషిణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఐటీలో ఫేర్‌వెల్ డే సంబరాలు

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కాలేజీలో బుధవారం బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు జూనియర్స్ ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ త్వరలో జరగబోవు పరీక్షలకు అందరూ కష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. చివరి సంవత్సరం విద్యార్థులు మాట్లాడుతూ తమకు ఉత్తమ విద్యను అందించిన అధ్యాపకులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సీనియర్లు, జూనియర్లతో తమ తమ అనుభూతులు పాలుపంచుకున్నారు. కేకులు కట్ చేసుకొని నృత్యాలు, పాటలతో సంతోషాన్ని వ్యక్తపరచుకున్నారు. ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, ఫేర్‌వెల్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వర్‌రెడ్డి, హెచ్ఓడీలు, డీన్‌లు, ఏవో జగదీశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

30న ఉచిత నివాస స్థలాల పట్టాలు పంపిణీ

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి జన్మదినోత్సవ శుభ సందర్భంగా ఆర్యవైశ్య నిరుపేదలకు ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో ఉచిత నివాస స్థలాల పట్టాల ధ్రువీ కరణ పత్రాలు జారీ కార్యక్రమాన్ని ఈనెల 30వ తేదీ శ్రీ వాసవి గాదంశెట్టి చెంచయ్య కల్యాణ మండపంలో (అమ్మవారిశాల)లో ఏర్పాటు చేయడం జరిగిందని కార్యదర్శి మురికి నాగేశ్వరరావు తెలిపారు.

అంబేద్కర్ రత్న అవార్డు గ్రహీత రవి బాబుకు సన్మానం

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

కడప నగరానికి చెందిన దాదా సంస్థ సీఎం రవికుమార్ బాబుకు కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ రత్న అవార్డును ప్రదానం చేసిన సందర్భంగా కడపలోని వైఎస్ఆర్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో అన్ని రాజకీయ సంఘాల కుల సంఘాలతో ఆమూరు బాలదాసు అధ్యక్షతన ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప ప్రజలకు మంచి పేరు తేవాలని కొనియాడారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ నాయకులు నర్రెడ్డి తులసిరెడ్డి, నజీర్ అహ్మద్, చీకటి చార్లెస్, తెలుగు దేశంనాయకులు అమీర్‌బాబు, రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, జి.లక్ష్మీరెడ్డి, మురికినాటి సునీత, కొండా సుబ్బయ్య, వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ పీఎం రవికుమార్ బాబు, సేవా కార్యక్రమాలలో అల్ప సంఖ్యాక వర్గాలకు ఎనలేని కృషి చేశాడని, సామాన్యమైన వ్యక్తిగా అన్ని వర్గాల ప్రజలకు దాదాస్ సంస్థ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా ఎంతో మందిని విద్యావంతులుగా చేసిన ఘనత బాబుకు దక్కిందని బాబు 40 సంవత్సరాల జీవిత చరిత్రలో కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఈ అవార్డు ప్రదానం చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అమీర్ బాబు మాట్లాడుతూ సేవా భావం కలిగిన వ్యక్తి రవిబాబు. ఇంత స్థాయికి ఎదిగా రంటే గొప్ప విషయమని ఆయన అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్ అహ్మద్, దళిత నాయకులు జజేవీ రమణ, బీసీ నాయకులు అవ్వారు మల్లికార్జున, చేలో రవి, దళిత నాయకులు హేతువాద సంఘం సీఆర్ఐ ప్రసాద్‌రావు, పాస్టర్ల అసోసియేషన్ సంఘ అధ్యక్షులు మల్లె విజయ భాస్కర్, సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, నగర కార్యదర్శి శివ, భాగ్యమ్మ, టీడీపీ లోక్‌జనశక్తి పార్టీ పెద్దవీటి నాగమణి, దళిత మిత్ర సంఘం జిల్లా వెంకటనాథ, హ్యూమన్‌రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏవీ రమణ, సంఘ సేవకులు సలావుద్దీన్, బీఎస్‌పీ జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప తదితరులు పాల్గొని రవి బాబుకు సన్మానం చేశారు. సీనియర్ దళిత నాయకులు ఆమూరి బాలదాసు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

పూలే విగ్రహ ఏర్పాటుకు అనుమతులివ్వండి

కమీషనర్‌కు బిసి సంఘం నాయకులు విన్నపం

మదనపల్లె, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

పట్టణంలో జ్యోతిరావుపూలే విగ్రహ ప్రతిష్టకు అనుమతులు ఇవ్వాలని బిసిసంఘం నాయకులు మున్సిపల్ కమీషనర్ ప్రమీళకు విన్నవించారు. బుధవారం నాయకులు మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్‌కు విగ్రహ ప్రతిష్టపై వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో అనువైన స్థలంలో విగ్రహ ప్రతిష్టకు అనుమతులు ఇవ్వాలంటూ కోరారు. సమాజాభివృద్ధికి ఎంతో సేవ చేసిన పూలే విగ్రహ ప్రతిష్టకు అధికారులు, ప్రజాప్రతినిదులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జన్నే రాజేంద్రనాయుడు, వేణుగోపాల్ క్రిష్ణమూర్తి, నాగరాజు, రాజశేఖర్‌నాయుడు, పొదల నరసింహులు, వెంకటస్వామి, రెడ్డిక్రిష్ణ, రెడ్డప్ప పాల్గొన్నారు.

వైకాపా ప్రభుత్వం కూలిపోయే రోజులు దగ్గరలో ఉన్నాయి

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

వైకాపా ప్రభుత్వం కూలిపోయే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కడప నగరం తెదేపా ఉపాధ్యక్షుడు కొండాసుబ్బయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం బూత్ కన్వీనర్ సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 73 సంవత్సరాలలో లోకేష్ ఫ్యామిలీ ని వదిలి రాత్రింబవళ్లు ప్రజల్లోనే ఉంటూ జగన్ రాష్ట్రంలో చేస్తున్న అరాచకాలు, అన్యాయాలు, అక్రమాలు, భూ దందాల, అబద్దాలు ఇచ్చిన హామీలు ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ఈ ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ఇన్‌ఛార్జి పాల్గొన్నారు.

ఒక్క సెల్ఫీకే రాద్దాంతమా..

- అభివృద్ధిపై చర్చకు సిద్ధం - వైసీపీ నేతలకు టీడీపీ సవాల్

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

కడప నగరాభివృద్ధిలో భాగంగా తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస రెడ్డి ఒక్క సెల్ఫీ పెడితేనే వైసీపీ నేతలు గిలగిలా కొట్టుకుంటున్నారని టీడీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంపీ సురేష్ ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు వారి హయాంలో అభివృద్ధి చేశామని చెప్పుకునే ధైర్యం లేక కాంగ్రెస్ అభివృద్ధి చేసిన పనుల గురించి చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని నాలుగేళ్లలో ఏం చేశారో తెలపాలని అభివృద్ధిపై చర్చకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జియాఉద్దీన్, పార్లమెంటు ఎస్సీ సెల్ కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో ఫ్యాన్లు లేక ఉక్కపోతలు

- జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలి

- పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

కడప రిమ్స్ ఆసుపత్రిలో ఫ్యాన్లు లేకపోవడంతో ఉన్న ఫ్యాన్లు సరిగ్గా తిరగకపోవడంతో తీవ్ర ఉక్కపోతకు బాలింతలు, చిన్నారులు గురవుతున్నారని జిల్లా కలెక్టరు స్పందించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న విజ్ఞప్తి చేశారు. కడప రిమ్స్‌లో మంగళవారం అర్ధరాత్రి సమ యంలో 15 మందికి పైగా బాలింతలను చిన్నారులను ఇతర వార్డులు అయిన చెవి, ముక్కు, గొంతు వార్డులకు తరలించారని, ఫ్యాన్లు లేవని ఉన్న ఫ్యాన్లు సరిగా తిరగకపోవడంతో రాత్రి పగలు ఇబ్బందులు పడుతున్నారని బాలింతలు, వారి బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకొని బాలింతలు చిన్నారులను ఫ్యాన్లు ఉన్న చోటికి మార్చాలని బంధువులు కోరుతున్నారు.

హనుమప్పవీధిలో వైభవంగా సీతారాములు కల్యాణం

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

కడప నగరం హనుమప్పవీధిలోని శ్రీశ్రీశ్రీ భద్రావతి భావనారుషి సీతా రాముల దేవస్థానంలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ ఛైర్మన్ ఆమంచి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ స్వామి వారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకరణ, మార్కండేయ దంపతుల కుమారుడైన శ్రీ భావన రుషి వారికి సూర్యదేవుడు ఛాయాదేవి దంపతుల కుమార్తె భద్రావతి దేవి అమ్మవారికి వేద పండితుల వేద మంత్రోచ్ఛారణల మధ్య కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం సామూహిక లలితా సహస్త్ర నామ పారాయణం, కుంకు మార్చన మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం, స్వామి

నేటి నుండి బ్రహ్మంగారి ఆరాధన గురుపూజ మహోత్సవాలు

– ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ

బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి క్రీ॥శ॥ 1963నకు సరియగు శ్రీముఖ నామ సంవత్సర వైశాఖ శుద్ధ దశమి నాడు సజీవ సమాధి నిష్ట వహించారు. అప్పటి నుండి ప్రతి యేటా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. నేటి నుండి మే నెల 2వ తారీఖు వరకు 6 రోజుల వరకు ఆరాధన గురుపూజ మహోత్సవాలను నిర్వహిస్తున్నామని, ఇందులో ప్రధానంగా 30వ తారీఖున వైశాఖ శుద్ధ దశమి నాడు ఆరాధన కార్యక్రమం ఉంటుందని, మే నెల 1వ తేదీన కన్నుల పండువగా రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, 2వ తేదీన మహా ప్రసాదం వినియోగం ఉంటుందని, ఈ ఆరాధన ఉత్సవాలకు ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుండి విశేష సంఖ్యలో భక్తులు స్వామివారి మాలాదారణతో తరలివస్తారని, ఆరాధన ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం ప్రత్యేక చలువ పందిర్లు, ప్రత్యేక క్యూ లైను, స్వామివారి దర్శనానికి వెళ్ళే భక్తుల సౌకర్యార్థం కూలర్లు, త్రాగునీరు, కేశ ఖండన కోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక గదులు తదితర ఏర్పాట్లను ఆరాధనకు వచ్చే భక్తుల కొరకు ఏర్పాటు చేశామని మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు.

ఇంటర్ ఫలితాలలో గౌతం జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందించిన కళాశాల కరస్పాండెంట్ సౌజన్యలక్ష్మి

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన ఇంటర్మీడియేట్ ఫలితాలలో బద్వేలు పట్టణంలోని గౌతం జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో టౌన్ ఫస్ట్ సాధించగా, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు గౌతం జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పంగా సౌజన్యలక్ష్మి, ప్రిన్సిపాల్ రవి కుమార్ రెడ్డి తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూప్‌లో ఎన్.వి.శ్రీకాంత్ జిల్లా ఫస్ట్ (989/1000), ఎస్.కె.షాహిదా బాను (986/1000), కె.సూర్య ప్రకాష్ రెడ్డి (984/1000), ఎస్.కె.హఫీజున్ (980/1000), సీనియర్ బైపీసి గ్రూప్ నందు ఎస్.కె.నజియా (960/1000), వై.నిహారిక (956/1000), జూనియర్ ఇంటర్‌లో ఎంపీసీ గ్రూప్ నందు ఆర్.భూమిక టౌన్ ఫస్ట్ (462/470), ఎ.శశికళ (459/470), ఎస్.కె.రేష్మ (456/470), ఎస్.కె.మాబుపీర్ (457/470), బి.మమత (451/470) అత్యుత్తమ ఫలితాలు సాధించగా విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ పంగా సౌజన్యలక్ష్మి, ప్రిన్సిపాల్ రవి కుమార్ రెడ్డి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇంటర్ ఎంపీసీ, బైపీసీ విభాగాలలో తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, ఇంతటి విజయాలకు కారణం తమ కళాశాలలో క్రమశిక్షణతో కూడిన విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపక బృంధం కృషే అన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి కారకులైన అధ్యాపక బృంధాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు.

ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలి

– ఆర్యవైశ్య స్టేట్ మహిళా మండలి ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా గుణంతో ముందుకొచ్చినపుడే అనేక రకాలుగా చేయూతనిచ్చిన వారవుతారని ఆర్యవైశ్య మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, జిల్లా జనరల్ సెక్రటరి దేవతి లలిత, వీరభద్రస్వామి దేవస్థాన కమిటీ మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లక్ష్మీదేవి, పబ్బతి శ్రీదేవి, గొంట్లా కుమారి అన్నారు. బుధవారం విష్ణుప్రియ శిల్క్స్ అండ్ రెడిమేడ్స్ యజమాని, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, సతీమణి వాసవీ, వనిత క్లబ్ చార్టర్డ్ అధ్యక్షురాలు పత్తి హేమలత జన్మ దినోత్సవం పురస్కరించుకొని మైదుకూరు రోడ్‌లోని ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని పలువురు ఆర్యవైశ్య మహిళల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ముందుగా పత్తి హేమలతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆర్యవైశ్య మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి మాట్లాడుతూ బద్వేలు పట్టణంలోని ఆర్యవైశ్యులు సేవా కార్యక్రమాలలో పలు ప్రాంతాలలో ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చుట కొరకు పత్తి పద్మావతమ్మ కుటుంబ సభ్యులు ముందుకొచ్చి మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టడం సంతోషకరం అన్నారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ ట్రెజరర్ పెసల సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ అనుమలశెట్టి సిద్దయ్య, ఉరిమి నాగేంద్ర, గోనుగుంట్ల సతీష్, తులసి వెంకట సుబ్బయ్య, నేలపాటి బాబు పాల్గొన్నారు.

నారా లోకేష్ బాబుతో మండిపల్లి రాముడు

రాయచోటి టౌన్, ఏప్రిల్ 26ప్రభాతవార్త:

యువగలం పాదయాత్రలో నారా లోకేష్ బాబుని కలిసిన మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి నారా లోకేష్‌బాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగలం పాదయాత్ర కర్నూలు జిల్లా మంత్రాలయ నియోజకవర్గం కోసిగి మండలంలో కొనసాగుతున్న సందర్భంగా బుధవారం రాయచోటి టిడిపి నియోజకవర్గ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తన అనుచరులను, టిడిపి కార్యకర్తలను వెంటపెట్టుకొని వెళ్లి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్‌బాబును కలిసి ఆయనతో పాటు యువగలం పాదయాత్రలో నడిచారు. అనంతరం లోకేష్‌బాబుతో ప్రత్యేకంగా సమావేశమై రాయచోటిలో పలు సమస్యలను టిడిపి కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. అనంతరం రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్‌బాబు చేస్తున్న పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి ఓర్వలేక ఈ రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా ఇబ్బందులు గురిచేస్తున్నదని ఎన్ని ఇబ్బందులు పెట్టినా పాదయాత్రను అడ్డుకోలేరన్నారు. రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా టిడిపి అధికారంలోకి వస్తుందన్నారు. దీనికోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి టిడిపిని గెలిపించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు.

గంగరాజుపురంలో భూ హద్దుల నిర్వహణ

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని రాఘవరాజపురం పంచాయతి పరిధిలోని గంగరాజుపురంలో సర్పంచ్ ఆర్‌వి రమణ ఆధ్వర్యంలో భూ హద్దులలో రాళ్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భూ వివాదాలను నివారణ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్వహణను చేపట్టామని అన్నారు. గ్రామంలో భూ హద్దులు నిర్వహణకు రెవెన్యూ అధికారుల సలహా మేరకు రాళ్లను నాటినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాములవారి గుడి ప్రతిష్టలో పాల్గొన్న చెరుకూరి రవి

పోరుమామిళ్ళ రూరల్, ఏప్రిల్ 26ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ మండలంలోని యల్లువపల్లెలో బుధవారం నూతన రాముల వారి గుడి ప్రతిష్ట సందర్భంగా ముఖ్య అతిథిగా బద్వేలు తెలుగు యువత నాయకులు చెరుకూరి రవి పాల్గొనడం జరిగింది. అలాగే రాముల వారి గుడికి 1,20,000 చందా ఇవ్వడం జరిగింది. గుడి ప్రతిష్ట సందర్భంగా కుటుంబంతో రాములవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా చెరుకూరి దంపతులను స్వాగతం పలికి గ్రామస్తుల వారిని సన్మానించారు అనంతరం ఆయన స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ మార్కెట్ యార్డు ఛైర్మెన్ చెరుకూరి చెన్నారాముడు, కలవకూరి నడిపి వెంకటసుబ్బయ్య, కలవకూరి చిన్నవెంకటసుబ్బయ్య, చెరుకూరి కిట్టు, నరసయ్య, మండల అధ్యక్షుడు భైరవ ప్రసాద్, కలసపాడు మండల యువ నాయకులు ప్రహ్లల్లనాథ్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, అనిల్, ప్రసాద్, సాయి, నీలి నరసింహ ప్రసాద్, చంద్రమోహన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి క్యాడెట్‌లను సైనికుల్లాగా తీర్చిదిద్దాలి

ఎన్‌సిసి ఆఫిసర్ ఆర్‌కె తాపా

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

ఎన్‌సిసి క్యాడెట్‌లకు సైనికుల్లాగా తీర్చిదిద్దేందుకు శిక్షణ ఇవ్వాలని 30 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సిసి ఆఫిసర్ కమాండ్ లెఫ్టినెంట్ కర్నల్ ఆర్‌కె తాపా ఆదేశించారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ హైస్కూళ్లలో ఎన్‌సిసి విభాగాలను తనిఖీ చేశారు. ఎన్‌సిసి క్యాడెట్లతో మాట్లాడారు. రెండు చోట్లా సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సిసి అధికారికి ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం మేజర్ విజయభాస్కర్, ఎన్‌సిసి క్యాడెట్‌లు స్వాగతం పలికారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సిసి క్యాడెట్ ఒకరు, అగ్నిపథ్-2కు ఎంపికైనట్లు తెలిపారు. తమ కళాశాలకు ఎంతో గర్వకారణంగా ఉందని ఎన్‌సిసి అధికారికి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చే విషయమై చర్చించారు. ఈ ఆర్యక్రమంలో ప్రభుత్వ హైస్కూల్ ఎన్‌సిసి అధికారి చక్రధర్‌రాజు, ఎన్‌సిసి సుబేదార్ బిష్టోని, శివప్రసాద్, చలమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ వైఖరికి నిరసనగా ఉపాధ్యాయులు నిరసన

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ ఉపాధ్యాయుల పట్ల వ్యవహరిస్తున్న వైఖరికి నిరసనగా బుధవారం రాజంపేటలో ఫ్యాప్టో రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. పనికిమాలిన పనులను ఉపాధ్యాయులు చేయాలని చెప్పడం దుర్మార్గమన్నారు. ఉపాధ్యాయుల ప్రాథమిక కర్తవ్యం విద్యాబోధన అని అయితే దానికంటే ముందు వివిధ యాప్‌లతో కాలయాపన జరిగేలా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల సమక్షంలో ఉపాధ్యాయుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇలా అయితే విద్యార్థులు, తల్లిదండ్రులు గురువులను ఎలా గౌరవిస్తారని ప్రశ్నించారు. ముఖ్య కార్యదర్శి ఇలాగే వ్యవహరిస్తూ పోతుంటే ఉద్యమం తప్పదని ఆందోళనలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు వై.సుబ్రమణ్యంరాజు, ఎం.రమణయ్య, ఎంవి సుబ్బారెడ్డి, ఎం.నరసింహులు, యు.నాగేంద్ర, బి.సుధాకర్, ఎం.సత్యనారాయణ, ఎం.నాగేశ్వర్‌గౌడ్, బి.స్వామినాథన్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలతో వేగం పెంచండి

– మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్

రాయచోటి, ఏప్రిల్ 26ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలని కమిషనర్ గంగాప్రసాద్ హౌసింగ్ అధికారులు, వార్డు ఇంజనీరింగ్ కార్యదర్శులకు సూచించారు. నారాయణరెడ్డిపల్లె లేఔట్‌లో ఇళ్ల నిర్మాణాలను కమిషనర్ పరిశీలన చేశారు. సకాలంలో సిమెంట్, ఇసుక అందుతున్నాయా లేదా అని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. బిల్లులు సకాలంలో జమ అవుతున్నా యా అని ఆరా తీశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ కార్యదర్శులు, మున్సిపల్, మెప్మా హౌసింగ్ అధికారులతో సమీక్ష చేశారు. లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణంలో అన్ని విధాల సహకరించాలని సూచించారు. ఇళ్లు పూర్తయిన లబ్దిదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట లేఔట్‌నందు మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ భవనంలో పాల్ హరీష్ బస్ట్ విగ్రహం ఆవిష్కరణ

జమ్మలమడుగు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పట్టణంలో ఉన్న రోటరీ క్లబ్ భవనంలో రోటరీ సంస్థ వ్యవస్థాపకులు పాల్ హరీష్ బస్ట్ విగ్రహాన్ని రోటరీ క్లబ్ గవర్నర్ ఒమ్మిన సతీష్ బాబు మరియు విగ్రహ ప్రదాత బాగ్‌సింగ్ పన్ను చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కుండా భాస్కర్, ప్రధాన కార్యదర్శి కాటం పార్థసారధి తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ ఒమ్మిన సతీష్ బాబు మాట్లాడుతూ పంజాబ్ రాష్ట్ర రోటరీ క్లబ్ రోటరీయన్ బాగ్‌సింగ్ పన్ను యావత్తు భారతదేశంలో ఉన్న 800 రోటరీ క్లబ్‌లకు ఆయన ఉచితంగా తన సొంత డబ్బులతో రోటరీ వ్యవస్థాపకులు పాల్ హరీష్ బస్ట మెటల్ విగ్రహం ఇవ్వడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ రాష్ట్రానికి చెందిన విగ్రహాల ప్రదాత బాగ్‌సింగ్ పన్ను మాట్లాడుతూ జమ్మలమడుగు రోటరీ క్లబ్ సంస్థకు పాల్ హరీష్ బస్ట్ విగ్రహం తన సొంత డబ్బులతో ఉచితంగా అందజేశామని తెలిపారు. అనంతరం జమ్మలమడుగు రోటరీ క్లబ్ తరుపున అతిథులకు శాలువా కప్పి పూల బొకేతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ పెద్దలు, సభ్యులు, సహాయ గవర్నర్ రెడ్డన్న, సాదుగోపాలకృష్ణ, రోటరాక్ట్ ప్రెసిడెంట్, కార్యదర్శి, సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన ఏపీ మోడల్ కాలేజీ విద్యార్థులు

లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె ఏపీ మోడల్ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. బుధవారం సాయంత్రం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత సాధించిన సయ్యద్ సారిక షబనం (బైపీసీ) 945, తులసీ 905, గణతేజ. 897 మార్కులు సాధించారు. అలాగే రాజేశ్వరి 844(ఎంపీసీ) వెంకట తేజస్విరి 796(సీఈసీ) టాప్ మార్కులు సాధించారు. మంచి మార్కులు సాధించిన మోడల్ స్కూలు పీజీటీ అధ్యాపకులకు ప్రిన్సిపల్ రేఖ, వైస్ ప్రిన్సిపల్ రాజ్‌కుమార్, విజయకుమారి, విజయ, శివ శంకర్‌రెడ్డి, విజయ, సుధాకర్, నిత్యపూజయ్య, సుజాతమ్మ, జఙ్రుద్వేగం, శ్రీకళ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కష్టపడి మంచి మార్కులు తెప్పించిన ఉపాధ్యాయులకు ప్రిన్సిపల్ రేఖ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతేడాది కూడా పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఏపీ మోడల్ స్కూలు మంచి ఫలితాలు సాధించిందని ఈ ఏడాది కూడా మంచి ఫలితాలు సాధించారని ఆమె తెలిపారు.

రసాయనాలు లేని వ్యవసాయమే లక్ష్యం

రామాపురం, ఏప్రిల్ 26ప్రభాతవార్త:

ప్రతి రైతు నవధాన్యాలతో సాగు చేయాలని ప్రకృతి వ్యవసాయం మధుకర్ తెలిపారు. మండల కేంద్రమైన రామాపురంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నవధాన్యాలు సాగుపై ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీల సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు సొంతంగా ఘనజీవామృతం తయారు చేసుకొని, విత్తనాలు బీజామృతంతో విత్తన శుద్ధి, నారును నారు శుద్ధి చేసుకొని విత్తుకోవాలన్నారు. పిఎండిఎస్ విత్తనాలును పెళటైజషన్ చేసి చల్లుకోవడం వల్ల మొలక శాతం బాగా వస్తుందని నీటి ఎద్దడి తట్టుకొని, తక్కువ వర్షపాతం అయిన కూడా విత్తనాలు మొలకలు వస్తాయన్నారు. 365 రోజులు ఏదో ఒక పంటతో భూమిని కప్పి ఉంచాలని తెలిపారు. భూమిలో కార్బన్ శాతం పెంచాలంటే ఎక్కువ మొక్కల టివి పెంచాలని తెలిపారు. కార్యక్రమంలో మండంలో ఉన్న అందరు ఎపిసిఎన్ఎఫ్ స్టాఫ్, రైతులు పాల్గొన్నారు.

ప్రేమాలయంలో అన్నదాన కార్యక్రమం

రామాపురం, ఏప్రిల్ 26ప్రభాతవార్త:

లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో సుండుపల్లి మండలం జంగంపల్లి వాస్తవ్యులు మహదేవయ్య వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు జానీబాబు ఆర్థిక సౌజన్యంతో రామాపురం మండలం బండపల్లి సమీపంలో ఉన్న ప్రేమాలయం వృద్ధాశ్రమంలో బుధవారం అన్నదానం చేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్య క్రమాలు చేయాలని కోరారు. దాత జానీబాబు మాట్లాడుతూ మా తండ్రి మహదేవయ్య వర్ధంతి పురస్కరించుకొని ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశ్యంతోనే మా తండ్రి జ్ఞాపకార్థంగా ప్రేమాలయం వృద్ధాశ్రమంలో ఉండే వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ వి. హరీష్, చంద్ర, నందిని, ట్రావెల్స్ వినోద్‌కుమార్ నాయక్, డాట్ కుటుంబ సభ్యులు, ప్రేమాలయం మేనేజర్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

రామాపురం, ఏప్రిల్ 26ప్రభాతవార్త:

మండల పరిధిలో ఆదర్శ పాఠశాల, కస్తూర్బా బాలికల పాఠశాల, డాక్టర్ అంబేద్కర్ బాలికల పాఠశాలలో ఇటీవల మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ ఫస్ట్‌ఇయర్ పబ్లిక్ పరీక్షల్లో 113 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 50 మంది విద్యార్థులు పాస్ కాగ 63 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. సెకండ్ ఇయర్ ఇంటర్‌లో 62 మంది విద్యార్థులు పాస్ కాగా 31 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. పాఠశాల వారిగా ఫస్ట్ ఇయర్ ఇంటర్‌లో కస్తూరిభా బాలికల కళాశాలలో మొదటి సంవత్సరం 23 మంది బాలికలకు గాను 12 మంది పాస్ కాగా 11 మంది ఫెయిల్ అయా ్యరు. డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఫస్ట్ ఇయర్ 24 మంది విద్యార్థులగాను 6 మంది పాస్, 18 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. ఇంటర్ సెకండియర్‌లో 42 మంది విద్యార్థులకు గాను 17 మంది పాస్ కాగా 25 మంది ఫెయిలయ్యారు. ఆదర్శ పాఠశాలలో 66 మంది కాను 32 మంది పాస్, 34 మంది ఫెయిల్ అయ్యారు. సెకండ్ ఇయర్‌లో 75 మందిగాను 34 మంది పాస్, 41 ఫెయిల్ అయ్యారు. ఇంటర్ సెకండియర్‌లోని శిరీష 930 బైపిసి, సెకండియర్ శ్రీజన్య 927మార్కులు సిఈసి సాధించారు.

2024లో కాంగ్రెస్‌దే విజయం

రాయచోటి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

2024 సంవత్సరంలో జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దే విజయమని రాయచోటి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ అల్లాబకాష్ సిఎల్పి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇది కల కాదుగదా నిండా నాలుగు నెలలు నిండలేదు పార్టీ పగ్గాలు చేతబూని. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు. జిల్లాల పర్యటన,కార్యాలయ భవనం మరమ్మతులు, పెద్దమొత్తంలో పన్ను చెల్లింపు,మనుషులను ఆకర్షించి అనతి కాలంలోనే ఘనవిజయాన్ని స్వంతం చేసుకున్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాం గ్రెస్‌పార్టీ 150 సీట్లు వస్తాయి అన్నది ఎంత నిజమో రుద్రరాజు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్లో కూడా విజయం సాధిస్తుందని అంతే నిజమన్నారు. కార్యక్రమంలో ఏపీసిసి డెలిగేట ఎస్ఎండి గౌస్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్ ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ ,జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు చెన్నకృష్ణ, తాలూకా మహిళా అధ్యక్షురాలు రవణమ్మ, చిన్నమండెం మండలాధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి ,రామాపురం మండల అధ్యక్షుడు రామదాసు ,లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు రమణ, సంబేపల్లి మండల అధ్యక్షుడు రామచంద్ర ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారం కాజేసిన మహిళ అరెస్ట్

కడప క్రైం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

కడప తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలో ఐటీఐ సర్కిల్ సమీపంలో కావ్య హాస్టల్‌లో వంట మనిషిగా పని చేస్తున్న లక్ష్మీదేవి తన యజమాని వెంకటరామిరెడ్డి తల్లి అమ్మణ్నికి సంబంధించిన బంగారు గొలుసును కాజేసింది. తన తల్లిని ఆసుపత్రికి తీసుకొని వెళ్లి రమ్మని వెంకటరామిరెడ్డి లక్ష్మీదేవిని కోరారు. దీంతో అమ్మణ్నిని ఆసుపత్రిలోకి తీసుకుని వెళ్లి వచ్చి బంగారు చైను కాజేసింది. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీఐ ఉలసయ్య దర్యాప్తు చేశారు. లక్ష్మీదేవి దగ్గర నుంచి 3 తులాల బంగారు గొలుసు రికవరీ చేసి తమ సిబ్బందితో కలిసి అరెస్టు చేశారు.

శ్రీవారి ముఖద్వారానికి ఎమ్మెల్సీ చేతుల మీదుగా భూమిపూజ

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ముందు వైపు స్వామివారి ముఖద్వారానికి బుధవారం దేవాదాయ శాఖ ఈవో శివయ్య, ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి చేతుల మీదుగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం దిన దిన అభివృద్ధి చెందుతుందని, బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ అయినప్పటి నుండి ఆలయాన్ని అత్యంత సుందరీకరణగా అభివృద్ధి చేపట్టడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆలయానికి కూడా అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడం, పలు కార్యక్రమాలకు భక్తులు విరివిగా విరాళాలు అందజేయడం ఎంతో సంతోషకరం అన్నారు. ప్రజలందరూ స్వామివారి ఆశీర్వాదాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ముఖద్వారమునకు సుమారు 40 లక్షల రూపాయలు వ్యయం అవుతుందని, కావున భక్తాదులందరూ విరివిరిగా విరాళాలు అందజేసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. విరాళాలు అందించిన దాతల పేర్లను శిలా ఫలకాలపైన ముద్రించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకూ తాము చేపట్టిన ఆలయ అభివృద్ధికి కృషి చేసిన దాతలందరికీ తాము ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి స్టేట్ సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామి రెడ్డి, మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి, మాజీ మార్కెట్ యార్డు వైస్